నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 1 ఏప్రిల్ 2025 పేజీలు 8


3 లో...

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

పరిశీలించిన మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని, గొట్టిపాటి






## ముస్లిం ప్రార్థనా మందిరాల వద్ద పటిష్ట బందోబస్తు

బాపట్ల, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినం పురస్కరించుకుని సోమవారం ముస్లింలు ప్రార్థనలు నిర్వహిస్తున్న ఈద్గా, మసీదుల వద్ద జిల్లా ఎస్పీ తుషార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు జరుగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. కుల మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా సందేశాలు, వదంతులు వ్యాప్తి చేస్తే ఇటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియాపై నిఘా ఉంచారు.

## ఈద్గాలో ప్రార్థనలు



రేపల్లె, మేజర్‌న్యూస్: నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ఈదుల్ ఫితర్ గా భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమించారు. గత నెల రోజులుగా ఎంతో పవిత్రంగా దీక్షలు చేపట్టి అల్లా యొక్క అనుగ్రహానికి ముస్లిం సోదరి సోదరులు ఆశీస్సులు అందుకున్నారు. సోమ వారం తెల్లవారుజామున నుండి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మసీదు మత పెద్దల సమక్షంలో ఉపవాస దీక్షలను విరమిం చారు. అనంతరం పట్టణంలో చిన్న పెద్ద కుటుంబ సభ్యులు ఐక్యత ప్రతిబింబించే విధంగా పట్నంలో ర్యాలీ నిర్వహించి రేపల్లెలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సామూహిక ప్రార్థ నలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రము ఖులు రాజకీయ నాయకులు ముస్లిం సోదరు లకు రంజాన్ ముగింపు శుభాకాంక్షలు తెలిపారు. పరస్ప రం కరచాలనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పేద ప్రజలకు మెడికల్ క్యాంపులు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఉచిత మెడికల్ క్యాంపులు గ్రామీణ పేద ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తాయని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు అ న్నారు.నీలా ఆనందరావు కమలం ల జ్ఞాపకార్థం డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్య నిపుణులతో వేమూరు మండలం బలిజేపల్లి లో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు.శిబిరాన్ని విజయబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు వైద్యం అందించే దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.వైద్య శిబిరంలో డాక్టర్ అన్వేష్ కుమార్,డాక్టర్ రాజశేఖర్ కాసుల,డాక్టర్ తేజస్వి జల్లేపల్లి,డాక్టర్ పవన్ కుమార్ లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు దొప్పలపూడి సుధాకర్,గ్రామ సర్పంచ్ బొజ్జ వెంకయ్యమ్మ, కోగంటి విశ్వం,బుచ్చి వెంకయ్య,సంస్థ ప్రతినిధులు ఎల్బీ రాకేష్,అనుపం,దేవరాజ్, రాజు,హర్షిత్,సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల బిల్డింగ్ నందు రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు సూచనల మేరకు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు ల సమక్షంలో జరపబడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా తాండ్ర సాంబశివరావు (బాపట్ల), వైస్ ప్రెసిడెంట్ గా పట్నం విశ్వేశ్వర రావు(అనంతపురం), ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (రాజమండ్రి), జాయింట్ సెక్రటరీ గా ఇల్లా మన్మథ రావు (శ్రీకాకుళం), ట్రెజరర్ గా కే ఉమామహేశ్వర రావు (విజయవాడ) లు ప్రమాణం చేశారు. ఇక నుండీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి, మాజీ సైనికుల కు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుం ది అని రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి మాజీ సైనికులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడుల నిచ్చే వంగడాలను ఎంచుకోవాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అధిక దిగుబడులను అందించే మొక్కజొన్న వంగడాలను రైతులు ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బయో షీడ్స్ జెనెటిక్స్ రీజనల్ మేనేజర్ వి.సత్యప్రసాద్ అన్నారు.మండల సమీప గ్రామమైన చావలిలో లంకోజి మల్లేశ్వరరావు సాగుచేసిన మొక్కజొన్న పొలంలో సోమవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ 9695 నెంబరు మొక్కజొన్న విత్తనాలు నాటినచొ వేరు వ్యవస్థ దృఢంగా ఉండి,గాలికి పడిపోకుండా, ఎరువులు తక్కువ వాడకంలో అధిక దిగుబడులు పొందవచ్చు నన్నారు. ఒక్కొక్క మొక్కజొన్న కండి 200 గ్రాములు కు తగ్గకుండా అధిక దిగుబడులు ఇస్తుందన్నారు.యకరాకు 45 నుంచి 50 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించవచ్చని, నత్రజని అధిక మోతాదులో వాడకపోయినా పైరు ఎప్పుడూ పచ్చదనంతో ఉంటుందని ఆయన తెలిపారు. 9596 రకం ఒకే రీతిగా సమానంగా ఉండే పెద్ద కండెలు,నారింజరంగులో ఉండే బరువైన గింజలు,ఎండు తెగులును తట్టుకోగల శక్తి కలిగి ఉంటుందన్నారు.అధిక దిగుబడి నిచ్చే నమ్మకమైన 9695 మొక్కజొన్న వంగడాన్ని రైతులు సాగు చేసి ఆర్థికంగా లాభ పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ జి నరేష్,ఏరియా మార్కెటింగ్ డెవలప్మెంట్ పడమట సాంబశివరావు, సిబ్బంది లుక్కా మాణిక్యరావులతోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపు సభ్యుల మూడోరోజు శిక్షణ



కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గ్రామస్థాయిలోని డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యుల కుటుంబాలకు రాబోవు ఆర్థిక సంవత్సరమైన 2025-26 సంవత్సరానికి ఆర్థిక జీవనోపాదుల ప్రణాళికలు తయారు చేయాలని మండల డిఆర్‌డిఏ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.గోపీనాథ్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో కొండేపి పెదకండ్లకుంట, జాళ్ళపాలెం, కట్టవారి పాలెం, పేరిదేపి, మిట్టపాలెం గ్రామ పంచాయతీలలోని వివోఏలు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపియం మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ఎన్యూమరేటర్లు, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఇఆర్‌పి సంస్థ వారి ఉద్దేశాలను మేరకు వారికి కేటాయించిన డ్వాక్రా గ్రూపు సభ్యురాలు నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వం నుంచి విడుదలైన ఆన్‌లైన్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతినెల వివోఏలు వారి పరిధిలో ఉన్న గ్రూపులకు చేస్తున్న మొబైల్ బుక్ కీపింగ్ కొత్త వర్షన్ అయిందని ఈ వర్షన్‌లో గ్రూపుల వాళ్ళు ఏర్పాటు చేసుకునే మీటింగ్ స్థలాన్ని జియో పెన్సింగ్ చేయాలని గ్రూపు సభ్యుల ముఖాలను గుర్తించి హాజరు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు డి.మల్లికార్జున, గోవిందమ్మ, రామానుజులు, రమణమ్మ, అకౌంటెంట్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి. విజయభాస్కరరావు, ఆధ్వర్యంలో విశ్వావసు తెలుగు నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది పండుగ పురస్కరించుకొని ఆలయ పురోహితులు కారంపూడి రమణాచార్యులు మరియు సాయి, మోహన్లచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గ్రామపురోహితులు ఓరుగంటి పవన్ కుమార్ శర్మ ఉగాది పంచాంగ శ్రవణం గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# సత్యసాయిబాబా మందిరంలో పంచాంగ శ్రవణం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకొంటున్నానని పంచాంగ శ్రవణకర్త పరిమి శిమన్నారాయన అన్నారు.కర్లపాలెం శ్రీ భగవాన్ సత్యసాయి సేవా మందిరంలో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిమన్నారాయన పంచాంగ శ్రవణం చేశారు.వాసవి క్లబ్ ,క్వీన్స్ క్లబ్ సభ్యులు పేదలకు దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎస్బీ కిషోర్, గ్రామ సేవల జిల్లా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు,చంద్రారెడ్డి, అచ్యుత వెంకన్న ,కె.కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి,కె.సుబ్బారావు, నిరంజన్, ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ ,వాసవి క్లబ్,క్వీన్స్ క్లబ్,ఆర్యవైశ్య సంఘ నాయకులు తునుగుంట్ల వెంకట సుబ్బారావు, లలితబాబు, పబ్బిశెట్టి వెంకట రంగారావు,కె ఓ ఎన్ ఎం ప్రసాదరావు, తునుగుంట్ల రామ్మోహన్‌రావు,కృష్ణమూర్తి, లక్ష్మయ్య, శ్వేత, అనూష,పరమేశ్వరి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## యాక్షన్ టవర్స్ వద్ద చలివేంద్రం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం యాక్షన్ టవర్స్ వద్ద హైదరాబాద్ వలి తండ్రి ( మాజీ ఆర్మీ )అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం చలివేంద్రంను ప్రారంబిం చారు. మంచి నీళ్ళుతో పాటు ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు.దీనిని బాటసారులు, వాహన దారులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలా, ఈశ్వర్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యశాలలో వంద పడకలుగా మార్చాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రస్తుతం ఉన్న 30 పడకల వైద్యశాలను 100 పడకలగా మార్చాలని కోరుతూ బిజెపి రాష్ట్ర నాయకులు పిన్ని సాంబశివరావు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల వైద్యశాల రోగులకు సరిపోవటం లేదని కావున గమనించి దానిని 100 పడకలుగా మార్చాలని కోరినట్టు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నల్లరిబ్బన్లు ధరించి నమాజ్‌లో నిరసన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమరావతి జాతీయ రహదారి నంద్యాల రోడ్డులో గల ఈద్గాలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు వేల సంఖ్యలో నమాజ్‌లో పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) పిలుపు మేరకు నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్‌లో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఈ బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాజ్యాంగపరమైన ముస్లింల హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. నమాజు అనంతరం శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశామని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు.

## దశదినకర్మలో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ఒంగోలులో జరిగిన కర్నేటి ప్రసాద్ సతీమణి కర్నేటి పద్మజ దశదినకర్మ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు చెప్పా రు. ఏపీ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ నూక సాని బాలాజీ, జనార్దన్, కర్నేటి రవి తదితరులు పాల్గొన్నారు.





# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

## పరిశీలించిన మంత్రులు కొలుసు పార్ధసారథి, అనగాని, గొట్టిపాటి

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు యువత భరోసా కోసం 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో ఏర్పాట్లను మంత్రులు కొలుసు పార్ధసారథి, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం బాధ్యతతో పంపిణీ చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో 64 లక్షల పెన్షన్లను ప్రతినెలా 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో పంపిణీ చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు 3 వేల నుంచి 4 వేలకు ప్రభుత్వ వచ్చిన నెలలోనే పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పేదల పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచడానికి అయిదేళ్లు పట్టిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు అప్పులు కట్టలు కట్టలు చేసినప్పటికీ తమ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రత, త్యాగం, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక: మంత్రి స్వామి



కొండేపి, మేజర్‌న్యూస్ : పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని, పండుగ నాడు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం నాడు కొండపి ఈద్గాలో ముస్లింలతో కలిసి మంత్రి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం. ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. కొండపిలో ఈద్గా నిర్మాణానికి నాడు టీడీపీ ప్రభుత్వం సహకరించింది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రకు వెళ్లేవారికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. ఆ అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు: మంత్రి సత్యప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆశయంతో ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నూతన సర్వీసులను ఏర్పాటు చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ డిపో వచ్చిన 10 నూతన బస్సులను సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్.టి.సి. చైర్మన్ కొనకల్ల నారాయణరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిం చాలని లక్ష్యంతో నూతన సర్వీసులు కావాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడిని అడిగిన వెంటనే పది ఆర్టీసీ సర్వీసులను అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. రేపల్లె నుండి తిరుపతి పుణ్యక్షేత్రానికి బస్ సర్వీస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డిపో మేనేజర్ ఎస్ సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 2న రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన

**ప్రారంభించనున్న నారా లోకేష్, అనంత్ అంబానీ**

**ఉపయోగంలేని భూములతో రైతులకు ఆర్థిక లాభం**

**రాష్ట్ర వ్యాప్తంగా 500 ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళిక**

**ప్లాంట్ల నిర్మాణంతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు**

**ఉద్యోగాల కల్పనతో వలసలు తగ్గుముఖం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

సూర్యప్రతినిధి, ఒంగోలు

రిలయన్స్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మొదటి కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్‌కు సంబంధించి ఏప్రిల్ 2న జరిగే శంకుస్థాపన లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అనంత్ అంబానీలు సంయుక్తంగా పాల్గొంటారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను సోమవారం ప్రత్యేకంగా పర్యవేక్షించిన ఆయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో పాటు రైతుల ఆర్థిక స్థితి మెరుగు పరచడానికి అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే నిరుపయోగంగా ఉన్న భూములను సీబీజీ ప్లాంట్ల నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. కౌలుకు ఇచ్చినా రూ. 4, 5 వేలు మాత్రమే వచ్చే భూములతో పాటు వేసిన పంట చేతికి కూడా రాని భూములను ఇందుకోసం గుర్తించినట్లు మంత్రి వివరించారు. ఇటువంటి భూములను కౌలుకు ఇస్తే రైతుకు రూ.31 వేలు, ప్రభుత్వ భూములకు రూ.15 వేలు వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. కౌలుకు ఇవ్వకపోయినా ప్లాంట్‌కు అవసరమైన గడ్డిని పండించి ఇచ్చినా అన్నదాతకు ఆర్థిక లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ప్లాంట్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఉపాధి కలుగుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

వేలాది మందికి ఉపాధి వలసలు తగ్గుముఖం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుపయోగమైన భూముల్లో సుమారు 500 సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100 టన్నుల కెపాసిటీతో ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్లాంట్ల నిర్మాణానికి సుమారు 5,000 ఎకరాలను కేటాయించామన్నారు. కనిగిరితో పాటు గిద్దలూరు, మార్కాపురం, దర్శితో పాటు కొండెపిలోనూ ప్లాంట్ల నిర్మాణాలను చేపడతామన్నారు. 20 టన్నుల కెపాసిటీ కలిగిన ఒక్కో సాధారణ ప్లాంట్ నిర్మాణంతో సుమారు 250 నుంచి 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. దీనితో పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో వలసలు వెళ్లే అవసరం ఆ ప్రాంత ప్రజలకు ఇకపై తగ్గుతుందని చెప్పారు. మొత్తం ప్లాంట్ల నిర్మాణాలన్నీ పూర్తయితే వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడంతో పాటు, రైతులకూ ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరగబోయే ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.






## చీరాలకు చేరుకున్న మంత్రులు

చీరాల, మేజర్‌న్యూస్: చిన్నగంజం మండలంలోని కొత్త గొల్లపాలెంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో భాగంగా సభా ప్రాంగణం ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని సత్య ప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేసేన నరేంద్ర వర్మలు ముందుగా చీరాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆహ్వానం మేరకు చీరాల క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి టీడీపీ కార్యకర్తలను పలకరించారు. చీరాల నియోజక వర్గంలో చేపడున్న పలు అభివృద్ధి పనులను కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే కొండయ్యతో మంత్రులు చర్చించారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినం సందర్భంగా పేర్నమిట్ట 39వ డివిజన్ పీర్లమాన్యంలో మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన మసీద్ నందు ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్ని ముస్లిం సోదరి సోదరమణులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్, టీడీపీ నాయకులు వాసేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, కరిచేటి శ్రీనివాసరావు, షేక్ అమానుల్లా, కల్లూరి వెంకటేశ్వర్లు, సాహెబ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రంజాన్ మాసం సందర్భంగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు సోమవారం దీక్షలు విరమించి రంజాన్ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు.భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామానికి చెందిన ముస్లిం యువత, పెద్దలు,మసీదు పెద్దలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన లు పూర్తి అయిన అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు విచ్చేశారు.కార్యాలయం వద్ద రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాను కలసి సత్కరించారు. సాయి బాబా ముస్లిం పెద్దలకు,యువతకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాస్టిక్ నివారణకు ప్రజలను చైతన్యవంతులను చేయాలి: మంత్రి గొట్టిపాటి

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు ప్రజలను చైతన్య వంతులను చేయడంలో ఉద్యోగులు భాగస్వాములు కావడం అభినందనీయమని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, కనిగిరి తాలూక తరపున ప్లాస్టిక్ సంచులు వినియోగం నిషేధంలో భాగస్వాములు కావాలని ప్రజలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని నివారించే విధంగా చైతన్యం తీసుకొని రావాలన్న ఉద్దేశ్యంతో జనపనార సంచులు (బ్యాగ్‌లు) కనిగిరి తాలూక ఉద్యోగులందరికీ



పంపిణీ చేయాలని ఎన్జీఓ సంఘం బ్యానర్ తో తయారు చేయించిన సంచులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కనిగిరి, గిద్దలూరు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అశోకరెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఎన్జీఓ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకట రమణారెడ్డి ,కార్యదర్శి షేక్ హజరత్ అలీ, పెన్షనర్ సంఘం అధ్యక్షుడు తమ్మినేని పెద్దిరెడ్డి,నాగభూషణం, చెన్నయ్య, ఎన్జీవో కార్యవర్గం సభ్యులు జక్రయ్య ,కిరణ్ కుమార్, జివి అరవింద, మల్లికార్జున, వెంకట సుబ్బయ్య, సింగంపల్లి రామ్ ప్రసాద్, సతీష్, వెంకటరెడ్డి, రాజేష్, రసూల్, రామప్రసాద రెడ్డి, నరసింహారావు, హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం పి-4 సర్వే: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు సంవత్సరాది ఉగాది ముఖ్యమంత్రి చంద్రబాబు పి 4 విధానానికి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వరమని ఇలాంటి విభిన్నమైన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. 1999లో సమైక్య రాష్ట్ర సీఎంగా ఆయన ప్రకటించిన జన్మభూమి, 2014లో గ్రామాల దత్తత స్వీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి. జన్మభూమి పథకం ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లిందని, తమజీవితాలను బాగుచేసిన గ్రామాలు, ప్రాంతాల రుణం తీర్చుకోవడానికి ప్రవాసాంధ్రులు, పారిశ్రామికవేత్తలు, ఎంతోమంది ధనవంతులు ఉత్సాహంగా జన్మభూమిలో భాగస్వాములయ్యారు. ఆనాటి జన్మభూమి పథకం అప్ డేటెడ్ వెర్షనే పి 4 గతంలో జన్మభూమి పథకంతో గ్రామాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. ప్రభుత్వ తోడ్పాటు, దాతల సహకారంతో మంచినీటి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజ్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంగన్‌వాడీ కేంద్రాలు, వీధిదీపాల ఏర్పాటు వంటి వాటితో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టింది. తాను ప్రకటించిన పథకంలో తానే



భాగస్వామిగా మారి నాటి సీఎం హోదాలో చంద్ర బాబు విశాఖ జిల్లాలోని ఏజె న్సీ గ్రామంను దత్తత తీసుకున్నారు. ఆయన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ భువనేశ్వరి తన తల్లి సొంతూరు కొమరోలును, నారా లోకేశ్ ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరును దత్తత తీసుకున్నారు. రాష్ట్రంలోని 40లక్షల కుటుంబాలను ప్రభుత్వం పి 4కు అర్హతకలిగినవిగా గుర్తించిందన్నారు.

### పి 4 విధానం విజయవంతమై ఓట్లు రావని గ్రహించే వైసీపీ విమర్శలు

పి 4 విధానం విజయవంతమవుతుంది.. ఆ పై పేద కుటుంబాలు తాము విసిరే ఓట్ల వలలో చిక్కుకోరనే భయంతో జగన్ అండ్ కో తమ నోటికి పనిచెప్పారు. ప్రపంచం మొత్తం అభిమానించే నాయకత్వ లక్షణాలు, దూరదృష్టి ఉన్న నాయకుడిని, ఆయన ఆలోచనల్ని తప్పుపట్టడం తప్పు, వైసీపీనేతలకు మరేమీ తెలియదని ప్రజలకు కూడా అర్థమైంది. వైసీపీ విమర్శలు ఒక రకంగా పేదల జీవితాలు మార్చే పి 4 విధానానికి తగిన ప్రచారం కల్పిస్తాయని అనిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## వివిధ కార్యక్రమాల్లో డాక్టర్ లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొదిలి రోడ్‌లోని టిడిపి నాయకులు షేక్ సుభాని రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. 16వ వార్డులో అడపాల పెద్ద నాగేశ్వరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగ ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, అంకయ్య, కర్నా శ్రీను, సైసల్ షాప్ బుజ్జి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు తదితరలు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు బస్సులను ఏర్పాటు చేయండి

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంతో ప్రసిద్ధిగాంచిన మోపిదేవి గ్రామంలో వేం చేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కు బస్సులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్టీసీ సంస్థ చైర్మన్ కొనకళ నారాయణరావు కు పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ పురాతన దేవాలయము ప్రసిద్ధమైన మోపిదేవి దేవాలయం కు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక సంఖ్యలో భక్తులు వస్తున్నారని వారికి బస్ సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను సంప్రదించి ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారని ఆ ప్రాంతం కు బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రేపల్లె నుండి విశాఖపట్నం



శ్రీకాకుళం బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు సాయి కృష్ణమాచార్యులు, నటరాజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ ప్రార్థనలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండ లంలోని పలు మసీదు ,ఈద్గాల వద్ద రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం దండుబాటలోని ఈద్గా వద్ద రంజా న్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరిని ఒకరు హత్తుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకొన్నారు.కర్లపాలెం, పేరలి, గణపవరం, నాగరాజుపాలెం, నల్లమోతువారి పాలెం గ్రామాలలో రంజాన్ పండుగ ప్రార్థనలు చేశారు.

# పర్యాటకరంగా చిన్నగంజాం అభివృద్ధికి కలెక్టర్ కృషి ఫలించేనా?

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ముఖ్యమంత్రి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసేందుకు నేడు వస్తున్నారు. జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు మోటుపల్లి గ్రామంలో మ్యూజియం ఏర్పాటుకు కలెక్టర్ మురళి సీఎం దృష్టికి తీసుకువెళ్తారా అనే విషయం జిల్లా ప్రజల నాను డిగా ఉంది. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా భూముల రీ సర్వేలో కలెక్టర్ పాల్గొని 3960 ఎకరాల భూమిని రీ సర్వే పనులు పరిశీలించే క్రమ ంలో మోటుపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. కాకతీయులు, చోళ రాజులు నాటి అబ్బాయి శాసనాల భద్రత కొరకు మోటుపల్లి గ్రామంలో మ్యూజియం ఏర్పాటు చేసి పర్యా టక రంగంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాకతీ య గణపతి దేవుని అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌఢ దేవాలయాల శాసనాలను భద్రపరు స్తామన్నారు. శ్రీకృష్ణదేవరాయలు నాటి ముందు ఉన్న కొండవీటి రాజుల





శాసనాలు, కాకతీయులు నాటి శాసనాలు, త్రవ్వకాల్లో వెలుగులోకి వచ్చిన 13వ శతాబ్దం నాటి చారిత్రాత్మక పంచలోక విగ్రహాలు హైదరాబాద్ నగరంలోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచిన శాసనాలను, విజయవాడలోని బాపు మ్యూజియంలో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మోటుపల్లికి వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. మోటుపల్లి దేవస్థానంలో తమిళ సంస్కృతంలో లిఖితమైన అభయ శాసనాలను తెలుగులోకి అనువాదించి రాళ్లపై పురావస్తు శాఖ ద్వారా లిఖిస్తామని, మూడు శాసనాల్లోని తాత్పర్యం ప్రజలందరికీ అర్థమయ్యే లా సాధారణ తెలుగు భాష లోకి అనువాదిస్తూ రాళ్లపై చెక్కిస్తామన్నారు. వీటిపై అధ్యయనం చేస్తున్న బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథరామరెడ్డి, పురావస్తు శాస్త్రవేత్త జ్యోతి చంద్రమౌళి, ఎన్జీవోలు జిల్లా కమిటీగా ఏర్పడి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీటన్నిటిపై అధ్యయనం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మోటుపల్లి గ్రామంలో మ్యూజియం ఏర్పాటు చేసి పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తానని హామీ నేడు సీఎం దృష్టికి తీసుకువెళ్లనున్నారా ? సూర్యలంక వాడరేవు లాగా మోటుపల్లి తీరప్రాంతం ప్రసిద్ధి చెంది పర్యాటకంగా పునాదులు పడతాయా హామీ లు అమలు చేసే విధంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కలెక్టర్ జే వెంకట మురళి తీసుకువెళ్తారా అనేది వేచి చూడాలి.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం జరిగిన రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 10 గంటలకు గ్రామం నడిబొడ్డున ఉన్న పెద్ద మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద రంజాన్ పర్వదిన వేడుకల గురించి ముస్లిం సోదరులకు వివరించారు. ముస్లిం పెద్ద ఖురాన్‌లోని రంజాన్ విశిష్టతను గురించి, ప్రేమ, త్యాగం, పవిత్రతకు, మత సామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు.

# ముస్లిం, మైనార్టీలు అభివృద్ధే టిడిపి ధ్యేయం





- ఈద్గా అభివృద్ధికి రెండు లక్షలు ఆర్థిక సహాయం
- ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
- డాక్టర్ కడియాల లలిత్‌కుమార్

దర్శి, మేజర్‌న్యూస్: ముస్లిం, మైనార్టీల అభివృద్ధే టిడిపి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. రంజాన్ సందర్భంగా కురిచేడు రోడ్డులోని ఈద్గా మైదానం వద్ద శనివారం జరిగిన నవాజ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని మైనార్టీల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అడిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ కడియాల లలిత్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈద్గా అభివృద్ధికి అవసరమైన ప్లాట్ ఫామ్ నిర్మాణానికి వ్యక్తిగతంగా 2 లక్షల విరాళంగా ప్రకటించారు. గతంలో కూడా మసీదు అభివృద్ధికి ముస్లిం సోదరులు కోరిక మేరకు 7,86,000 ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా షాదీ ఖానా ఏర్పాటు మసీదును పూర్తి చేయడం ఈద్గా అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ పరంగా నగర పాలక పంచాయతి నుండి నిధులు మంజూరు చేపిస్తానని డాక్టర్ లలిత్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా దర్శి ప్రాంతంలో మైనార్టీలకు తగిన గుర్తింపుని ఇచ్చి ఆదరిస్తామని నామినేట్ పోస్టులు భర్తీలో కూడా వారికి ప్రాధాన్యతనిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ హామీ ఇచ్చారు. ప్రకటించిన రెండు లక్షల రూపాయల విరాళాన్ని అక్కడికక్కడే ముస్లిం పెద్దలకు అందజేసారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానం నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న శుభ సందర్భంగా ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు అందరు డాక్టర్ కడియాల లలిత సాగర్‌ని సత్కరించారు. డాక్టర్ లలిత్ రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానంలో ముస్లిం పెద్దలను సత్కారించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని ముస్లిం సోదరులు, షేక్ మౌలాలి, కౌన్సిలర్ వలిబాబు, సుభాని, అల్లాబక్షు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, చిన్న, వాసు, కర్నా శ్రీను,సానే సుబ్బయ్య, సంగా తిరుపతిరావు, కౌన్సిలర్‌లు నక్క రంగా, దత్తాత్రేయ, దినకర్, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చిరంజీవి, చాతరాసి కొండయ్య, బ్రహ్మయ్య తదితర నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు ఫ్యాప్టో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: న్యాయమైన సమస్యల సాధనకై నేడు బుధవారం సాయంత్రం మూడు గంటలకు ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా ఫ్యాప్టో ఆన్లైన్ మీటింగ్ ద్వారా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె.ఎర్రయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ ఎస్ఎండీ రఫీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు వి మాధవరావు, డి.జయ రావు, జివిమ్ డి సనావుల్లా, ఎస్.కె అబ్దుల్ హై, వి.జనార్దన్‌రెడ్డి, బి. వెంకట్రావు, వై వెంకట్రావు, సభ్యులు ఎస్ రవి, డి. శ్రీనివాసులు, మర్రి శ్రీనివాసులు, పర్రె వెంకట్రావు, బి. అశోక్ కుమార్, చల్లా శ్రీనివాసులు, ఎస్కే అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు




పొదిలి, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినాన్ని సోమవారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక బుగ్గ చలం ట్యాంక్ సమీపంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా ఉండాలని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన చేశారు. రంజాన్ పర్వదిన సందర్భంగా పలువురు హిందూ సోదరులు ఈద్గా ప్రాంగానికి చేరుకుని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు పలు ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై వివేమన తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్

### ఒంగోలులో ఈద్గా, మసీదుల్లో ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు

### స్వచ్ఛంద సేవకులు మజ్జిగ, మంచినీళ్ళ పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముస్లీం సమాజం రంజాన్ పండుగను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఒంగోలులోని కొణిజేడు బస్టాండ్ వద్ద ఉన్న ఈద్గా, పలు ప్రాంతాల్లోని మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు రంజాన్ సందేశాన్ని ఇచ్చారు. అందరూ సోదర భావనతో మెలగాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో పలు ప్రాంతాల్లో స్వచ్ఛంద సేవలు ముస్లీం సోదరులకు మజ్జిగ, మంచి నీళ్ల సదుపాయం ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరం 27వ డివిజన్‌లో రంజాన్ పర్వదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సుబ్బారావు ఆధ్వర్యంలో 3000 మంది ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రేమ కరుణ త్యాగాలకు ప్రతిరూపమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కపిల్ బాషా, పటాన్ హనీఫ్, ఖాన్ క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పోతంశెట్టి దుర్గా, పప్పు శ్రీనివాసరావు, కొప్పురావూరి సురేష్, చీదెళ్ల ఉమ, గోళ్ల వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, కుర్రా ప్రసాద్ బాబు, మద్దులూరి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.



## మోటూరి ఉదయం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమిద్దాం: కంకణాల రమాదేవి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా ఉద్యమ నేత మోటూరి ఉదయం 23వ వర్ధంతి కార్యక్రమం సోమ వారం ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌బిజీ భవన్లో జరిగింది. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ గుంటూరు జిల్లా కమ్మవారి పాలెంలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన ఉదయం చిన్న తనం నుంచే స్వతంత్ర భావాలు కలిగి వుండేవారని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితమై ఉన్న ఆ కాలంలో స్వాతంత్ర ఉద్యమంలోనూ, ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో మహిళా సంఘాన్ని స్థాపించడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు సమాజంలో వున్న మూఢభావాలకు, సనాతన సాంప్రదాయాలకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా స్త్రీ పురుష సమానత్వం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు బి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మోటూరు ఉదయం స్ఫూర్తితో ఐద్వా ఆధ్వర్యంలో ఒంగోలులో మోటూరు ఉదయం ట్రస్టు ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రం నడుపుతున్నామని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా మూడవ శుక్రవారం బేతూన్ నర్సింగ్ హోమ్‌లో ఆమె మనుమరాలు అయిన డా.ఉదయిని సహకారంతో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఉదయం ట్రస్టు తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గృహహింస స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలపై మహిళలను చైతన్యం చేసేందుకు ఉదయం స్ఫూర్తితో కృషి సాగిస్తామని అన్నారు. కార్యక్రమానికి ముందుగా ఉదయం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బి.పెద్ద గోవిందమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు యన్. మాలతి, కె.రాజేశ్వరి, కె.రాణి పాల్గొన్నారు.

# రంజాన్ వేళ.. పోలీస్ బందోబస్తు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాలతో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ప్రార్థనా మందిరాలు, స్థలాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినం పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తూ జాగ్రత్తలలో



భాగంగా మసీదులు, ప్రార్థనా మందిరాలు,

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు**

స్థలాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు జరుగ కుండా బందోబస్తు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. డ్రోన్ కెమెరాలతో కూడా నిఘా ఏర్పాటు చేశారు.



## రంజాన్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీరాల, సాల్మన్ సెంటర్, పేరాల మసీదులలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాల్మన్ సెంటర్ ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ప్రార్థనలో ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా, ఐక్యతకు నిదర్శనంగా జరుపుకునే రంజాన్ వేడుకలో ముస్లీమ్ సోదరులతో కలసి పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ముస్లీం పెద్దలు కొన్ని సమస్యలను తమ దృష్టికి తెచ్చారని వాటిని ప్రధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేకి సత్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, జనార్ధన్, సయ్యద్ బాబు, మహ్మద్ మొయిన్ పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా కరేడు గ్రామానికి చెందిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కె.జాలి రెడ్డి సుమారు 60 ముస్లిం కుటుంబాలకు సోమవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ ఉల్ ఫితర్ ముస్లింలకు చాలా ముఖ్యమైన పండుగని అల్లా దీవెనలు ప్రతి కుటుంబంపై ఉండాలని వారికి అంతా మంచి జరగాలని కోరారు. గ్రామంలో కొన్నేళ్లుగా అన్ని కుటుంబాలకు రంజాన్ రోజు అందిస్తున్నట్లు,ప్రతి ఏడాది కూడా అండగా ఉంటామని ఆయన తెలిపారు. పండుగను గుర్తుపెట్టుకుని ముస్లింల కు తోఫా అందిస్తున్న జాలి రెడ్డికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ వైయస్సార్ సిపి మాజీ సర్పంచ్ కె.కృష్ణా రావు, మాజీ ఎంపీటీసీ పి.సుందరమ్మ, షేక్ వలి, ఖాజా, రామకృష్ణ, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థనలో ముస్లిం సోదరులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగంచేసుకునిశుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండిప్రజలుసుఖసంతోషాలతోజీవించాలనిఆకాంక్షించారుపోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణం లో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

## క్రైస్తవుల ఐక్యతను చాటేందుకే సిలువతో పాదయాత్ర



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: క్రైస్తవులు అందరూ ఏకతాటి ఉండాలని వారి ఐక్యతను చాటెందుకే మరియమ్మ పేటలోని పునీత ఆంథోని ప్రార్థన మందిరం సంఘస్థులు అందరితో పాదయాత్రను ఏర్పాటు చేయటం జరిగిందని ఆ చర్చి ఫాదర్ జగన్ అన్నారు. క్రైస్తవులు అందరు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరించే ఉపవాస దినములను పురస్కరించుకొన్న సందర్భంగా సోమవారం మరియమ్మ పేటలోని స్థానిక పునీత ఆంథోని చర్చి ఆధ్వర్యంలో క్రైస్తవులు అందరూ పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్ర మరియమ్మపేట చర్చి నుండి ప్రారంభమై కారంచేడు మండలంలోని స్థానిక లూర్ధు మాత దేవాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఫాదర్ జగన్ మాట్లాడుతూ దేశ ప్రజలు అందరూ శాంతి సమాధానంతో సంతోషంగా ఉండాలని చర్చి విశ్వాసులు అందరూ సుమారు 600 మందికి పైగా హాజరై పాదయాత్రను జయప్రదం చేయటం జరిగింది. ఇటీవల దైవ సేవకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి సంఘటన యావత్ భారతదేశంలోని ప్రజల అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని అన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సహోదరుల ప్రేమతో ఐక్యంగా జీవించాలని ఆయన కోరారు. అనంతరం ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చి ఫాదర్‌లు సందీప్, డేవిడ్ వాక్యోపదేశం చేసి విశ్వాసులందరికీ ఆత్మీయ ఆహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## సభ్యత్వ గుర్తింపు కార్డులు అందించిన గ్లోరీ యానెట్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సంగుపాలెం గ్రామం తెదేపా సభ్యత్వం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం సోమవారం మండలంలోని సంగుపాలెం గ్రామంలో కార్యకర్తలకు సభ్యత్వ గుర్తింపు కార్డులను పంపిణీ చేసి వారిని అభినందించారు డాక్టర్ గ్లోరీ. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవితంలో ఒక గుర్తింపు అనేది చాలా ముఖ్యమైన విషయం ఇలాంటి పరిస్థితులలో నేను పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం నాకు పార్టీ కల్పించిన గొప్ప అవకాశంగా నేను భావిస్తున్నాను. ఈ గుర్తింపు కార్డును చాలా మంది ఇన్సూరెన్స్ కోసం అన్న ఉద్దేశంతోనే చూస్తున్నారు. చాలామంది ఇతర పార్టీ వారు ఈ ఉద్దేశంతోనే పార్టీ సభ్యత్వం తీసుకున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో ఐ టీడీపీకి చెందిన మాట్లాపూడి నిఖిల్, బర్మా జాన్ బాబు, బర్మా శామ్యూల్, బర్మా చంటి, చందోలు రవికుమార్, గురిందపల్లి బాబురావు, చెరుకూరి యాదయ్య, సంపతి, దేవరకొండ అజయ్, బర్మా పిన్ని, రఫయేలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఉగాదిని పురస్కరించుకొని సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శివాలయంలో, చెన్నకేశవ స్వామి ఆలయంలో, పెద్ద బజార్ సీతారామస్వామి వారి ఆలయం, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గల సీతారాముల వారి ఆలయం, కోదండ రామస్వామి వారి ఆలయం, పెర్ణమిట్ట లోని చెన్నకేశవ స్వామి, రామలింగేశ్వర స్వామి, మండలంలోని మైనంపాడు, చిలకపాడు తదితర గ్రామాల్లో ఆయా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించి వేప పూత ప్రసాదాలను స్వీకరించారు. అర్చకులు పి.అజయ్ బాబు, ఎస్ బుజ్జి బాబు శర్మ, పి.చక్రాచార్యులు, దివి రమణాచార్యులు, నేలబట్ల శ్రీనివాసరావు, గూడా శివరామకృష్ణ, సాయిరాం, వి.నాగ సాయి కృష్ణ శర్మ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం గావించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో ముస్లిం సోదరులంతా సోమవారం భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లాహ్ హు అక్బర్ అంటూ మసీదు వద్ద నుండి ప్రధాన రహదారి వెంట ఈద్గా వరకు ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ప్రవచనాలను విని అనంతరం భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు జరపడం జరిగింది. అలాగే రంజాన్ పర్వదినం సందర్భంగా ఆనవాయితీగా ఈద్-ఉల్-ఫితర్‌ను పురస్కరించుకొని బీదలకు తమ వంతుగా దానాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముజావర్లు, ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.

## పేదలకు స్వీట్లు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగ సందర్భముగా మండల కేంద్రమైన నిజాంపట్నం ఇస్లాంపేట యూత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరియు అన్ని మతాల వారికి నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, అబ్దుల్లా బేక్, ఖాజావలి, అశ్రఫ్ అలీ, జిలాని (ఆర్మీ), తాజ్ ముల(టీచర్), ఇబ్రహీం, బాజీ, అబ్బాస్ ఖాన్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకును ప్రారంబించిన చీరాల, సలగల

కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం లో నూతన పెట్రోల్ బంక్‌ను మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి,బి సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కేసన శెంకరరావు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ తదితరులు ప్రారంభించారు. పేదలకు, రైతన్నలకు అందుబాటులో ఉండేందుకు ఈ బంక్ సేవలు అందుబాటులో ఉంటాయని బంక్ నిర్వహక్కులు సురేష్ తెలిపారు.నాణ్యతా ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాటిస్తామన్నారు. భారత్ పెట్రోల్ బంక్ సేవలు కోసం బంపర్ డ్రా ఏర్పాటు చేసారు.డ్రా లో గెలుపొందిన వారికి బహమతులు అందజేస్తామని వెంకట సురేష్ వివరించారు.





## ప్రముఖులకు ఘన సన్మానం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అద్దేపల్లి గ్రామంలో ని పద్మశాలీయ కళ్యాణ మండపం వారిచే విద్య, సాంస్కృతిక, కళలు,సామాజిక సేవా రంగాలలో నిష్ణాతు లైన పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. గ్రామానికి చెందిన యునెస్కో అవార్డు గ్రహీత వంగర చలమయ్య సిద్ధాంతి,విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు,డొంతు ప్రభావతి,కౌతరపు నాగేంద్రం,కటకం సాంబశివరావు, పచ్చారు హరికృష్ణ తదితరులకు ఈ పురస్కారం లభించింది. సామాజిక స్ఫూర్తి,భవిష్యత్ తరాలకు అందుతుందని సంఘం అభిప్రాయపడి గ్రహీతలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలీయ ప్రముఖుడు రామనాధం రామకృష్ణ, ఐలవరం జడ్పీ ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు, కొన్నిపాటి భాస్కరరావు,బండారు శ్రీనివాసరావు,వంగర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమవారం రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరి, సోదరీమణులు, ఎంతో భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలో ఉంటూ దైవాన్ని కొలవడం ఎంతో ఆదర్శపాయం అందరి జీవితాలలో ఆనందం నింపి శాంతిని తీసుకురావాలని అల్లాహ్ ఆశీస్సులతో ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మండల కేంద్రమైన నిజాంపట్నం లో ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థన చేశారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం రంజాన్ మాసం,అటువంటి పవిత్ర రంజాన్ మాసం ఆరంభం నుండి నేటి వరకు నెల రోజుల కఠిన ఉపవాస దీక్ష,ఖురాన్ పఠనం, ప్రార్థనలు అనంతరం ఆదివారం కనిపించిన నెలవంక ఆధారంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకోవడం విశేషం. భట్టిప్రోలు లోని మూడు ఈద్గాల వద్ద, పల్లికోన,వెల్లటూరు,వేమవరం గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం బయలుదేరిన ముస్లిం సోదరులు దారిపొడవున వున్న నిరు పేదలకు దాన ధర్మాలుచేసారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాకి ప్రతీకమైన రంజాన్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లీంలు మసీదులు, ఈద్గాల వద్ద అల్లాపై ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,68,200లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,68,200 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్లు ద్వారా 49, 730 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 29,940 శాశ్వత అన్నదాన పథకానికి 71,982 పంచామృత అభిషేకం విరాళముల ద్వారా 16,548 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు,దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా తాలూకా ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో లస్సీ పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం ఈద్గా ప్రాంగణంలో సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు పొదిలి, కొనకలమిట్ల, మరిపూడి మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లస్సీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. లస్సి కౌంటర్ ను సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, వై. బాల ప్రసాద్, జి. శ్రీనివాసులు, ఈదుమూడి కృష్ణ, సిహెచ్ శ్రీనివాసులు, శ్రీధర్, భవ్యశ్రీ, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, అభి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు శీతల పానీయాలు అందించిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ప్రత్యేక సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులకు పదవ తరగతి 1984-85 బ్యాచ్ చల్లని లస్సి పంపిణీ చేశారు. అనంతరం ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు ఫ్రెండ్స్ గొలమారి చెన్నారెడ్డి, కళ్ళం సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ విజయవంతం చేయాలి

### టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్రవిద్యాశాఖ మంత్రి,యువగళం విజయసారధి నారాలోకేష్ సహకారం, ప్రత్యేక కృషితో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 2వతేదీ దిగ్గజ పారిశ్రామిక సంస్థ రిలయన్స్ సంస్థ కనిగిరి నియోజకవర్గ పరిధిలో పి.సి.పల్లె మండల దివాకరపురం గ్రామంలో నిర్మించనున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి మండల టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మండలకేంద్రమైన సిఎస్ పురం గ్రామపంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కూటమి శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక దిగ్గజ సంస్థ రిలయన్స్ కంపెనీ అధినేత అనంత్ అంబానీ, మంత్రి లోకేష్, మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని బుధవారం ఉదయం 9గంట లలోపు భూమి పూజ చేయనున్న దివాకరపురం గ్రామానికి నాయకులు, కార్యకర్తలు చేరుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు అందుకు నిదర్శనం బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం అని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ, మంత్రులు హాజరవుతున్న బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజకు కనిగిరి ప్రజానీకం భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి లోకేష్, అనంత్ అంబానీలకు కృతజ్ఞతలు తెలపాలని యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం కుటుంబాల సోదర, సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని సిఎస్‌పురం, కోవిలంపాడు, అరివేముల, డిజిపేట, సి.నాగులవరం, అనికాళ్ల పల్లె, నల్లమడుగుల, ఉప్పలపాడు, ఏ.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఈద్గాలను రంగులతో అలంకరణ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీక, సోదరభావం, దానధర్మాలు, ప్రజలమధ్య ఐక్యతగా నిలిచే రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు చిన్నపిల్లలు సందడి నెలకొనగా మతపెద్దలు అల్లా బోధనలు ఉపదేశించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గాలవద్ద పిల్లలు పెద్దలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుని పలువురికి దానధర్మాలు చేశారు. రంజాన్ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముస్లిం కుటుంబాల ఇండ్ల వద్ద సందడి నెలకొని పలువురికి అన్నదానం చేశారు. మండలంలో రంజాన్ వేడుకలను ముస్లిం కుటుంబాలు విజయవంతంగా జరుపుకున్నారు.

## కాటంరాజు స్వామి తిరునాళ్లలో డాక్టర్ లలిత్‌సాగర్



దర్శి,మేజర్‌న్యూస్: మండలంలోని బట్టువారిపల్లె గ్రామంలో కాటంరాజుస్వామి వారి తిరునాళ్లలో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. కాటంరాజు స్వామివారికి పూజా కార్యక్రమంలో నిర్వహించి స్వామివారి ఆశీర్వా దాలు తీసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ లైటింగ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పులిమి ఎల్లయ్య, బట్టువారిపల్లె గ్రామ టిడిపి నాయకులు, మండలంలోని టిడిపి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ అంకయ్య, కర్నా శ్రీను, వివిధ హోదాలో ఉన్న టిడిపి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్ పట్ల వివక్ష వద్దు: బివి సాగర్



మార్టూరు, మేజర్‌న్యూస్: ట్రాన్స్‌జెండర్స్ పట్ల వివక్షత విడనాడాలని వారి పట్ల వివక్షత చూపించకూడదని, ట్రాన్స్‌జెండర్స్ అనేవాళ్లు సమాజంలో అనేక వివక్షతలు ఎదుర్కొంటున్నారని ఇదివాలా బాధాకరమైన విషయమని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమట్ల టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి సాగర్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ ట్రాన్స్ జెండర్స్ దినోత్సవం పురస్కరించుకుని మేదరమెట్ల హెల్ప్ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సాగర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ చట్టం-2020 ప్రకారం ప్రతి ఒక్క లింగమార్పిడి చేసుకున్న వ్యక్తులకు వారి అర్హత గుర్తించి వారికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా మంజూరు చేయబడే ట్రాన్స్ జెండర్ ధ్రువీకరణ గుర్తింపు పత్రం మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హెల్ప్ టిఐ ప్రోగ్రాం మేనేజర్ డి.సి హెచ్ కోటేశ్వరరావు, ఎం.ఈ.ఏ. టి. అనిల్ కుమార్, ఏ. ఏఎన్. ఎం. జె. రాధమ్మ, మార్టూరు నాగులప్పలపాడు అద్దంకి కొరిశపాడు ఔట్‌రీచ్ వర్కర్స్ కె. దుర్గా, ఎం. మల్లేశ్వరి, కృష్ణవేణి, సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.







## ఏపిఎస్ ఆర్టీసి కార్గోలో చేదు అనుభవం

### ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక కార్గోలో పట్టణానికి చెందిన షేక్ రాయపాటి జిలానికి చేదు అనుభవం కలిగింది. రంజాన్ పర్వదినం సందర్భంగా జిలాని ఒంగోలులోని ఓ షాపులో నూతన వస్త్రాలను ఆర్డర్ ఇచ్చారు. ఆయ వస్త్రాలను యాజమాన్యం కార్గో లో పార్సిల్ పంపించారు. అయితే కార్గో సిబ్బంది నూతన వస్త్రాలు పనికిరాని వస్త్రాలుగా మార్చారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని జిలాని విలేకరులకు తెలిపారు. అత్యంత ఖరిదైన బట్టలు కావడంతో బాధితుడు ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. సోమవారం రంజాన్ పండగ ఆనందంగా చేసుకోవాలని ఊహిస్తే ఆర్టీసి కార్గో చేదు అనుభవాన్ని మిగిల్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. కార్గో నిర్లక్ష్యంపై ఉన్నతాధికారుల దృష్టి సారించి తగిన న్యాయం చేయాలని బాధితుడు డిమాండ్ చేశారు.

## పిచ్చమ్మ దశదినకర్మలో కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ దశదినకర్మ సోమవారం ఒంగోలులోని సాయి ఐటి ఎ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కలిసి పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వైవి సుబ్బారెడ్డి, విక్రాంత్ రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సమాజంలోని ప్రజలందరూ సోదరభావంతో మెలగాలి: ఎస్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: సమాజంలోని ప్రజలందరు సోదర భావం మెలగాలని దర్శి ఎస్ఐ యం.మురళీ కోరారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సత్య నిష్ఠ, ధర్మ చరణ, దానాధర్మాలు, ఉపవాస దీక్షలతో పవిత్రంగా రంజాన్ మాసం ముగిసి ఈద్ ఉల్ ఫితర్‌ను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రగతి

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులు వేగవంతం

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై 2024-25 ఆర్థిక సంవత్సరములో సాదించిన ప్రగతిను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సోమవారం పత్రికా ప్రకటన ద్వారా వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో యిప్పటి వరకు 4 లక్షల 42 వేల కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేయడమైనది. ఈ 2024-25 ఆర్థిక సంవత్సరములో 1.35 కోట్ల పనిదినములు కల్పించుట లక్ష్యంగా, ఇప్పటి వరకు 1.29 కోట్ల పనిదినాలు 96 శాతం కల్పించుట జరిగినది. జిల్లాలో 2.95లక్షల కుటుంబాలలోని 5.06లక్షలమంది వేతన దారులకు పనులు కల్పించి, వేతనాలు రూపంలో రూ.272.00 కోట్ల రూపాయిలు చెల్లించారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో మౌలిక వసతులైన పశువుల షెడ్స్, సిమెంట్ రోడ్స్, తారు రోడ్లు, సుస్థిర వసతులు అనగా గ్రామీణ ప్రజలుకు రైతుల పొలములో పంట సంజీవ నిల్వలను నిర్మించారు. అలాగే ఈ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్రింద, గ్రామీణ మౌలిక సదుపాయాల పనుల కింద, రూ.180.70 కోట్ల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, సిసి డ్రెయిన్లు, బిటి రోడ్లు, టూరిజం రోడ్లు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అనుసంధానం చేయుట, రోడ్లు నిర్మించుట కొరకు 1369 పనులకు పరిపాలనా అనుమతులు తీసుకోవడమైనది. ఇప్పటి వరకు 1180 పనులు సంబందించి క్షేత్ర స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యాయి. 141 పనులు పురోగతిలో ఉన్నవి. దీనికి గాను రూ.132.02 కోట్లు ఖర్చు చేశారు.

**2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల ప్రణాళిక...**

ఈ ఆర్థిక సంవత్సరంలో రాబోవు 3 నెలలకు (ఏప్రిల్ జూన్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా లోని ఉపాది కూలీలకు 1.11 కోట్ల పని దినాలను 2.95 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా లక్ష్యాలు నిర్దేశించడమైనది. తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశారు.

# బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, అనంత్ అంబానీ రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఈనెల 2వ తేదీన పీసీ పల్లి మండలం దివాకరపల్లి గ్రామం వస్తున్న సందర్భంగా, జన సమీకరణ కొరకు మండలంలోని గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు ప్రతి ఇంటి నుంచి పసుపు జెండాతో ధరలు రావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# శ్రీసరస్వతి విద్యామందిర్ భవనాలకు శంకుస్థాపన




రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత లో విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ అన్నారు మండలంలోని చాట్రగడ్డ గ్రామంలో సోమవారం సనాతన వేదాంత నిష్ట శ్రమ పాఠశాలకు దాతలు అందించిన రూ.9 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అనే విషయాన్ని గుర్తించి వందేళ్ల కిందటే దాతలు వీరమాచినేని ఆంజనేయ శాస్త్రి, మైనేని రాజ గోపాల్ రావు, వెలగపూడి రామకృష్ణ, మైనేని సీతారామయ్య గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఎస్వీఎన్ఏ సరస్వతి విద్యామందిర్ కమిటీ సభ్యులను అభినందించారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. పుస్తకాలు, బూట్లు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు చేసి కేజీ నుండి పీజీ, విదేశీ విద్య వరకు లక్షలు రూపాయలు అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగపర్చుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రధానంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడా నికి టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యా రంగంలో పలు సంస్కరణలను ప్రవేశపెడుతు న్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని వెల్లడిరచారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంద న్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందుతాయన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,ఆర్.డి. ఓ. రామలక్ష్మి,విద్యా మందిర్ నిర్వాహకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడియాల వారి తేనీటి విందుకు కళ్యాణ్‌రామ్







## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కళ్యాణ్‌రామ్ మాటామంతి

దర్శి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి స్వర్గీయ నందమూరి హరికృష్ణ తనయుడు, సినీ నటుడు కళ్యాణ్‌రామ్ నరసరావుపేటలోని తెదేపా యువనేత డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తేనీటి విందుకు హాజరయ్యారు. రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు, కడియాల రమేష్, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిలు కొద్దిసేపు ముచ్చటించారు. నరసరావుపేటకు చెందిన పలువురు వైద్యులు, నందమూరి, కడియాల అభిమానులు కళ్యాణ్ రామ్‌తో ఫోటోలు దిగారు. అనంతరం కరతాళ ధ్వనులతో సందడి చేస్తున్న వేలాది మంది అభిమానులకు ఆయన అభివాదం చేశారు.

# ప్రజలకు సేవచేసి పదవీ విమరణ పొందడం అదృష్టం: ఎస్పీ





## ఉద్యోగ విమరణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవీ వీరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై జి.శ్రీనివాసరావు, గిద్దలూరు పోలీస్ స్టేషన్ విధులులో నిర్వహిస్తున్న కె.వి. రమణ రెడ్డి, స్వచ్ఛంద విరమణ ఐటి కోర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిహెచ్. శ్రీనివాసులులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటి నుండి నేటి వరకు ప్రజలకు సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పగలనక, రాత్రనక, పండగల సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని సంతమాగులూరు ఏల్చూరు కొప్పరం వెల్లలచెరువు కొమ్మలపాడు కుందుర్రు గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు చిన్నలు పెద్దలు ఒకరికొకరు ఆ లింగం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొని రంజాన్ పర్వ దినాన్ని ఘనంగా నిర్వహించారు.





## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా చేస్తున్న కఠిన ఉపవాసాన్ని దీక్షను విరమించుకున్నారు. తదనంతరం ఒకరినొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో ఉన్న పాత మసీద్ (మర్కస్) వద్ద నుంచి దర్శి రోడ్‌లో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. స్థానిక దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నమాజ్‌లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మతపెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. మండల కేంద్రమైన వెలిగండ్ల మసీదు నందు మొగులూరు మసీదు నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ మసీదులు అందంగా అలంకరించి ప్రత్యేకంగా కనిపించినవి గత నెల నుంచి ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా మతసామరస్యంగా హిందువులను అందరిని పిలుచుకొని విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి: సిఐ రామారావు



దర్శి, మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్ధాలకు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సిఐ వై.రామారావు కోరారు. మండలంలోని తూర్పు వీరాయపాలెంలో పల్లె నిద్ర కార్యక్రమంను సిఐ వై.రామారావు, ఎస్ఐ యం.మురళీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడొద్దని సూచించారు. గ్రామంలో గల సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి ఎక్కువ గా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ కోరారు. ఇంటి వద్ద సిసి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని సిఐ సూచించారు. యువత బెట్టింగ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ బిడ్డలు భవిష్యత్ బాగుండాలని నిద్రహారాలు మని పనిచేసి చదివిస్తున్నారని తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టలను దృష్టిలో పెట్టుకొని చదువు కోవాలని కోరారు. ఎస్ఐ మురళీ, మాట్లాడుతూ గ్రామాలలో దాతలు సహాయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అదేవిదంగా తమ ఇళ్ల వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడప వద్దన్నారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన బందోబస్తు విధులపై బ్రీఫింగ్ నిర్వహించిన ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నిమిత్తం మొత్తం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ సోమవారం చిన్న గంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసులకు బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు. మ్యాప్ ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ అధికారులను సిబ్బందిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలలో వెళ్ళమని తెలిపి స్వయంగా సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఏప్రిల్ 1 వ తేది మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్న గంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామం కు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పి, ఏడుగురు డిఎస్పీలు 27 మంది సిఐలు 67 మంది ఎస్సైలు ఉన్నారన్నారు. మొత్తం బందోబస్తు ను 11 సెక్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. బందోబస్తు విధులు పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమయ పాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరుగా ఉండాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులను కలుస్తారని, అనంతరం లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. స్థానికంగా ఉన్న దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక వద్దకు వస్తారని తెలిపారు. ఆ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసులు కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల న్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ దారి మళ్లించే ప్రదేశాలలో, ఇతర ముఖ్యమైన విధులు నిర్వహించే సంబంధిత అధికా రులకు భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు తెలియజేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు సమయానికి నీరు, ఆహారం అందేవిధంగా చూసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందికి వాటర్ బాటిళ్లు (లేదా) ప్యాకెట్లు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డిఎస్పీలు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి: ఎంపిడిఓ కృష్ణమూర్తి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుచౌటపాలెం ఎస్‌సి కాలనీలో గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరావు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ తలారి దేవప్రసాద్ మాట్లాడుతూ బలహీన వర్గాల సమస్యల పరిష్కారవేదిక పౌర హక్కుల దినోత్సవంసభలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వివిధ శాఖలవారి మండలఉన్న తాధికారి దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరి స్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 50 సంవత్సరాలనుండి దళితుడైన దాసరి



పాపయ్య సాగుచేసుకునే భూముల నుఅదే గ్రామసర్వే నెంబర్ 60/6లో 24 సెంట్లుభూమిని గ్రామానికి చెందిన అగ్రకులస్తులు దౌర్జన్యంగా ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని ఆయన ఆవేదనవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపరిపాలన అధికారి జకరయ్య, పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి ఏఎస్ డబ్ల్యు ఆఫీసు వార్డెన్ రామ కృష్ణారెడ్డి, బండి దేవప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తికి గాయాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన నేలపాటి శ్యామ్ (51) వ్యక్తిగత పనుల నిమిత్తం కర్లపాలెం వెళ్లి వస్తున్న క్రమంలో హైవే రోడ్డు లోని నూతన పెట్రోల్ బంక్ పనుల నిర్మాణం సామాగ్రి చేరవేసే లారీ నిలిచి ఉండటంతో మద్యం మత్తులో ద్విచక్ర వాహనం పై ఇంటికి వస్తున్న క్రమంలో ఢీకొన్నాడు. స్థానికులు 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు బంధువులు.

# మండల కేంద్రంలో ఘనంగా ఉగాది వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు పిట్టలవానిపాలెం లో ఘనంగా జరిగాయి. ఆదివారం నాడు జరిగిన ఈ ఉత్సవాలు గ్రామదేవత శ్రీ శ్రీ బండ్లమ్మ అమ్మవారి దేవస్థానం రచ్చబండ దగ్గర వందలాదిమంది ప్రేక్షకులు, ఆహుతుల మధ్య కోలాహలంగా వైభవాన్ని సంతరించుకున్నాయి. శ్రీ బండ్లమ్మ అమ్మవారికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రముఖులు, పిట్టలవానిపాలెం గ్రామ పురోహితులు, బ్రహ్మశ్రీ డాక్టర్ సోమాసి తిరుమల భాస్కర మోహనశర్మ పుష్పమాలలు సమర్పించారు. శ్రీ అమ్మవారి పాదపద్మముల సాక్షిగా ఏర్పాటుచేసిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ అందమైన సభావేదిక పైనుండి వేద పండితులు తిరుమల భాస్కర మోహనశర్మ పంచాంగ ప్రవచనం కార్యక్రమాన్ని వందలాదిమంది ప్రజలసాక్షిగా వీనుల విందుగా, అత్యద్భుతంగా నిర్వహించారు. మనోవిజ్ఞానవేదిక స్వచ్ఛంద సేవాసంస్థ, ఉగాది ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవ శుభాకాంక్షలతో వివిధ రంగాల్లో ప్రఖ్యాతి వహించిన కళామతల్లి ముద్దుబిడ్డలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులను ఆనందడోలికల్లో వోలలాడించారు. కళాసాంస్కృతిక వారసత్వానికి ఏ ఎల్లలు లేవని రాష్ట్ర, దేశవ్యాప్తంగా అనేక కళా ప్రక్రియలలో వారి వారి వినూత్నమైన విశేష ప్రతిభతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ప్రజల మన్ననలే ప్రశంసలుగా అవార్డులు పొందిన ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిట్టలవానిపాలెంలో శ్రీ విశ్వావసు నామసంవత్సర ఉగాది వేడుకలకు వారి అమృత తుల్యమైన



గంధర్వగానాలతో నిత్యనూతన వసంతశోభను చేకూర్చారు. వారు ఆలపించిన గానామృతం ప్రజలను సంతోష పరవసులను చేసింది.ఈ కార్యక్రమంలో రచయిత, హాస్యబ్రహ్మ పగడం వీరాస్వామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, టీటీడీ ప్రవచనకర్త, రచయిత మరదప కోటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు రచయిత ప్రముఖ హార్మోనిస్టు, దర్శకులు ఎందరినో నటీనటులుగా తీర్చిదిద్దిన మహావ్యక్తి ఎం. ఏసుపాదం, వివిధ ప్రాంతాలలో శ్రీ సత్య హరిశ్చంద్ర, బభ్రువాహన, శ్రీ రామాంజనేయ యుద్ధం, భూకైలాస్, మోహినీ భస్మాసుర మొదలగు 40 పైగా పౌరాణిక నాటకాలు అనేక సాంఘిక నాటకాలలో వివిధ పాత్రలు పోషించిన గాన గాంధర్వ ఆసోది అక్కిరెడ్డి, రాష్ట్రప్రభుత్వ 4 నంది అవార్డుల గ్రహీత, 400 పైగా ఇతర అవార్డుల కళా సాంస్కృతిక సంస్థ ఉషోదయ ఆర్ట్స్ అధినేత మొగలిపువ్వు వెంకటసుబ్బయ్య, గానకోకిల పులుగు బాలకోటిరెడ్డి, గురుస్వామి, అభినవ వీరబ్రహ్మేంద్రస్వామి ఉప్పాల శివశంకర్, ప్రఖ్యాత వర్ధమాన నటులు మాధవరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కళాకారులు మాట్లాడుతూ నాటక కళలు, సాంస్కృతిక సాంప్రదాయాలు బ్రతకాలంటే ఇలాంటి మంచి కార్యక్రమాలు చాలా చాలా అవసరం అన్నారు. పిట్టలవానిపాలెం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకులకు మనస్ఫూర్తిగా గ్రామస్తులకు, సహాయ సహకారాలు అందజేసిన వారికి శుభాభినందనలు తెలియజేశారు. బాపట్ల జిల్లా సమరతా సేవాసంస్థ ప్రముఖులు గాన కళానిధి ఐలవరం హేమ శంకరరావు, ప్రవచనకర్త ఎం. సీతాపతి మాస్టారు , నటభూషణ పొన్నపల్లి సత్యనారాయణ, భక్త శిఖామణి పడమటి కోటేశ్వరరావు, మండల ప్రముఖ్ అక్కల సుబ్బారెడ్డి తదితరులు జనజీవన స్రవంతిలో, సంఘంలో విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, పెద్దలు నడవవలసిన మంచి మార్గములను గూర్చి, మనోవిజ్ఞానవేదిక దశా, దిశానిర్దేశం ప్రస్తుత పరిస్థితులలో చాలా అవసరమై ఉన్నదని వివిధ విషయాలు తెలియజే శారు.ఈ కార్యక్రమమునకు పూర్తి సహాయ సహకా రములు అందజేసిన మనో విజ్ఞాన వేదిక సేవాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్, రాజర్షి, డాక్టర్ రుద్రరాజు వేంకట రవి- సుమతి పుణ్యదంపతులకు సభాముఖంగా అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆహ్వానిత పెద్దలందరినీ గ్రామ సర్పంచ్ బొలగాని అరుణ కుమారి సుబ్బారావు, దేవస్థానం పూజారి దోమ వేంకటేశ్వరరెడ్డి, కుమారి డి. అచ్యుతాంబ, కుమారి పి. దీప్తి, పత్రికా సంపాదకులు డాక్టర్ మున్నం చిన్నసుబ్బారెడ్డ, గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించడం జరిగినది.